

జాతీయజెండాను ఎగురవేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు



జెండా వందనం చేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు, కలెక్టర్ పమేలా సత్పతి, సీపీ అభిషేక్ మహంతి, మేయర్ సునీల్‌రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి



తెలంగాణ భవన్‌లో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్, నాయకులు



చొప్పదండిలో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



ఎల్ఎండీలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

జిల్లా అభివృద్ధికి కృషి

- 'అభయహస్తం' హామీలు ఒక్కొక్కటిగా అమలు
- పకడ్బందీగా 'రాజీవ్ ఆరోగ్యశ్రీ' అమలు...
- నిరుపేదల సొంతింటి కల సాకారం చేస్తాం
- 58,317 మంది రైతులకు రూ. 383.89 కోట్ల రుణమాఫీ
- స్వాతంత్ర్య దినోత్సవంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



ప్రసంగిస్తున్న శ్రీధర్‌బాబు

కరీంనగర్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లా సర్వతోముఖాభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, వాణిజ్యపన్నుల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పోలీసు కవాతు మైదానంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జిల్లా ప్రజల నుద్దేశించి మంత్రి శ్రీధర్‌బాబు ప్రసంగించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో తమ ప్రభుత్వం ముందుందన్నారు. అభయహస్తం హామీలను అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచే అమలు చేయడం ప్రారంభించామన్నారు. ఇందిరమ్మ గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి పథకాలు అమలు చేస్తున్నామన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 1,82,06,742 మంది మహిళలు ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత పకడ్బందీగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ పథకం ద్వారా జిల్లా లో 12,969 మంది పేదలు చికిత్స పొందారన్నారు.

మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

జిల్లాలో ప్రతి శుక్రవారం అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించే సభల్లో ఆరోగ్య సిబ్బంది పాల్గొని ఆరోగ్యం, పోషకాహారం పరిశుభ్రతపై మహిళలకు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. అన్ని వైద్య పరీక్షలు ఉచితంగా చేయిస్తున్నార న్నారు. నాణ్యమైన వైద్య, పరీక్షలు, శానిటేషన్, అడ్మినిస్ట్రేషన్, ఇన్‌ఫెక్షన్ కంట్రోల్‌లో 95 శాతం పాయింట్లు సాధించి జాతీయ స్థాయిలో హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రి మూడో ర్యాంకు సాధించిందని తెలిపారు. జిల్లాలోని 777 అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా 4,715 మంది గర్భిణులకు, 4087 మంది బాలింతలకు ఒక పూట సంపూర్ణ భోజనాన్ని పాలు గుడ్డుతో కలిపి అందిస్తున్నా మన్నారు.

ప్రతి నియోజకవరానికి 3,500 ఇళ్లు

నిరుపేదలు ప్రతి ఒక్కరికి సొంత ఇంటి కల నిజం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఈ సంవత్సరం 4.5 లక్షల గృహాలు నిర్మించాలని నిర్ణయించామని, ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద 500 రూపాయలకే వంట గ్యాస్ సరఫరా చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఈ పథకం కింద జిల్లాలో ఇప్పటి వరకు 1,47,084 మంది వినియోగదారులకు 2,79,243 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశామని చెప్పారు.

'గృహజ్యోతి'తో 1.57 లక్షల కుటుంబాలకు లబ్ధి

జిల్లాలో గృహజ్యోతి కింద ఇప్పటి వరకు 1,39,329 జీరో బిల్లులు జారీ చేశామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ పథకం ద్వారా 1,57,348 కుటుంబాలకు లబ్ధి చేకూరిందన్నారు. ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రూపాయల వరకు రైతుల రుణమా ఫీచేసి రాష్ట్ర ప్రభుత్వం చరిత్ర సృష్టించిందన్నారు. ప్రజాపాలన కార్యక్రమం ద్వారా 3,22,264 దరఖాస్తులను స్వీకరించామన్నారు. పౌరసరఫరాల శాఖ ద్వారా యాసంగిలో జిల్లావ్యాప్తంగా 321 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 2,68,050 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 52,572 మంది రైతుల నుంచి కొనుగోలు చేశామన్నారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ సంఘ సభ్యుల ద్వారా మున్సిపాలిటీల్లో 10,479 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కు స్కూల్ యూనిఫామ్‌లు కుట్టించి పాఠశాలలకు అందజేశామన్నారు.



పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపు

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠ శాలల్లో సౌకర్యాలు కల్పించి విద్యా ప్రమాణాలు మెరుగుపరచడానికి ప్ర భుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. జిల్లాలో 345 అమ్మ ఆదర్శ పాఠశాల ను ఎంపిక చేసి ఆయా పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు పనులు ప్రారంభించామన్నారు. జిల్లాలో 619 ప్రభుత్వ పాఠశాలలో 42,532 మంది విద్యా ర్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తోందన్నారు. విదేశాల్లో చదువుకోవాలనే పేద విద్యార్థుల కలను సాకారం చేసేందుకు ఒక్కొ క్కరికి 20 లక్షల చొప్పున ఆర్థిక సహాయాన్ని అంది స్తున్నామని తెలిపారు. స్టడీ సర్కిళ్ల ద్వారా వివిధ పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పుస్తకాలను ఉచితంగా అందిస్తూ, నిపుణులైన అధ్యాపక బృందంతో ఉచిత శిక్షణ ఇస్తున్నామని చెప్పారు.

రైతుల సంక్షేమానికి కృషి

జిల్లాలో రైతు రుణమాఫీ పథకం కింద మొత్తం 58,317 మంది రైతన్నలకు 383.89 కోట్ల రూపాయల రుణమాఫీ చేశామన్నారు. 2023-24 యాసంగిలో రైతుభరోసా ద్వారా 1,90,826 మంది రైతుల కు 177.61 కోట్ల రూపాయలు అందజేశామని చెప్పారు. రైతు బీమా కింద 15 ఆగస్టు, 2023 నుంచి ఇప్పటి వరకు జిల్లాలో మరణించిన 465 మంది రైతులకు 5 లక్షల రూపాయల చొప్పున 23.25 కోట్ల రూపాయలను బీమా రూపంలో చెల్లించామన్నారు. ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ ద్వారా జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఆయిల్ పామ్ తోటల విస్తీర్ణ పథకం కింద 2300 ఎకరాలకు లక్ష్యాన్ని నిర్దేశించామని తెలిపారు.

మత్స్యకారుల కోసం చేపల పెంపకం

మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. చేపల పెంపకానికి అవసరమయ్యే మొత్తం పెట్టుబడిని ప్రభుత్వమే భరించి లాభాలను మత్స్యకారులకు అందించే కార్యక్రమాలు అమలు చేస్తుందని మంత్రి తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 194.05 లక్షల రూపాయలు ఖర్చుతో 216.22 లక్షల చేప పిల్లలను 80.15 లక్షల రూపాయల ఖర్చుతో 33.48 లక్షల రొయ్య పిల్లలను విడుదల చేసిందన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారుల వారసులకు 5 లక్షలు, పాక్షిక అంగ వైకల్యంపొందిన వారికి లక్షరూపాయల చొప్పునచెల్లిస్తున్నామని తెలిపారు.

చేనేత కార్మికులు రాయితీలు

చేనేత కార్మికులకు అవసరమైన నూలు, రసాయనాల కొనుగోలుపై 40 శాతం రాయితీ అందిస్తున్నామన్నారు. నేతన్నకు చేయూత పథకం ద్వారా 4.42 కోట్ల రూపాయలు చేనేత పారిశ్రామికుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. నేతన్న బీమా పథకం కింద చేనేత కార్మికులు చనిపోతే వారి నామినీకి ఐదు లక్షల రూపాయలు అందజేస్తున్నామన్నారు. ఈ పథకంలో 2,326 మంది చేనేత, అనుబంధ కార్మికులను చేర్పించామన్నారు. మరమగ్గాలకు 50 శాతం సబ్సిడీపై విద్యుత్ అందిస్తున్నామన్నారు.

ఔత్సాహిక పారిశ్రామకవేత్తలకు ప్రోత్సాహం

జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందిస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. పరిశ్రమ రంగంలో జిల్లా ఆరో స్థానంలో ఉందన్నారు. జిల్లాలో ఇంతవరకు 2,237 సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు 16,138 మధ్యతరహా పరిశ్రమలు ఉన్నాయని తెలిపారు. టీఎస్-ఐపాస్ ద్వారా 47 పరిశ్రమలకు అవసరమైన అనుమతులు జారీ చేశామన్నారు. టీ-ఐడియా పథకం కింద 39 పరిశ్రమలకు 2024 ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు పెట్టుబడి రాయితీ, పావలా వడ్డీ విద్యుత్ రాయితీ కింద 86.45 కోట్లు ఇచ్చామని తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ పమేలా సత్పతి, సీపీ అభిషేక్ మొహంతి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

1.23 లక్షల మందికి ఉపాధిహామీ జాబ్‌కార్డులు

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలో 1,23,459 జాబ్ కార్డులు జారీ చేశామని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 22.61 లక్షల పనిదినాలను కల్పించి 85,593 మంది ఉపాధి కూలీలకు పనులు కల్పించామన్నారు. బ్యాంకు లింకేజీ కింద 2023-24 ఆర్థిక సంవత్సరంలో 12,010 స్వయం సహాయక సంఘాలకు 770.2 కోట్ల రూపాయల రుణాలను మంజూరు చేశామన్నారు. రాష్ట్ర స్థాయిలో జిల్లా 120.25 శాతంతో ప్రథమ స్థానం సాధించిందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో 7,772 మంది మహిళలను కొత్తగా మైక్రో ఎంటర్ ప్రైజెస్ గుర్తించచామన్నారు. జిల్లాలో వనమహోత్సవం క్రింద 313 గ్రామ పంచాయితీలలో 17.8 లక్షల మొక్కల పెంపకం చేపట్టామని, 8,62,088 మొక్కలు నాటామన్నారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

కరీంనగర్ కల్చరల్, ఆగస్టు 15: భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పరేడ్‌గ్రౌండ్‌లో గురువారం పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. వివిధ వేషధారణలతో త్రివర్ణ పతాకాలతో భారతమాతను, దేశభక్తులను, స్వాతంత్ర్య సమరయోధులను కీర్తిస్తూ చిన్నారులు నృత్యాలు చేస్తూ నాటికలు ప్రదర్శిస్తూ అకట్టుకున్నారు. కరీంనగర్ పోలీస్ టీం పిరమిడ్స్ డాగ్ స్క్వాడ్స్, బహిరంగ మద్యపానం, హత్య గుర్తింపు, కిడ్నాపర్ల చెర నుంచి విడుదల, బాంబ్ స్క్వాడ్, వెపెన్‌డ్రిల్ వంటి ప్రదర్శనలు ప్రధానాకర్షణగా నిలిచాయి. అనంతరం ఎల్ఎండీ కాలని ఫ్రీడం ఫైటర్ ట్రస్టు, జడ్పీహెచ్ఎస్ మానకొండూరు (బాయిస్), రీజినల్ స్పోర్ట్స్ స్కూల్ కరీంనగర్, బిర్లా ఓపెన్‌మైండ్, పారమిత విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, మహాలక్ష్మి పథకంపై మెప్మా బృందం, ఆర్‌పిపిలు, గంజాయి నిరోధంపై సప్తగిరికాలని ప్రభుత్వ పాఠశాల, స్వచ్ఛదనం-పచ్చదనంపై సప్తగిరికాలని ప్రభుత్వ పాఠశాల, జెడ్‌పిహెచ్ఎస్ మన్నెంపల్లి పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు ఆలోచింపజేశాయి. విద్యార్థులను మంత్రి శ్రీధర్‌బాబు, అధికారులు అభినందించారు.





విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు



స్వాతంత్ర్య సమయోధులతో మంత్రి శ్రీధర్ బాబు

స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం

కరీంనగర్ కల్చరల్, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పరేడ్‌గ్రౌండ్‌లో గురువారం మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు పలువురు స్వాతంత్ర్య సమయోధులను సన్మానించారు. నాయకులు, అధికారులతో కలసి వారి వద్దకు వెళ్లి మాట్లాడారు. కంకణాల రాజిరెడ్డి, జాలి వెంకటరాజిరెడ్డి, రొంటాల భగవాన్‌రెడ్డి (కనుకులగిద్దె), కడార్ల జనార్ధనాచారి (హుజూరాబాద్), బీరం కనకారెడ్డి, చింతకుంట నరపవ్వ, పొనగంటి భారతి (మొగిలిపాలెం), భూపతి జనార్ధన్ (ఎలబోతారం), ఎర్రబెల్లి రంగారావు, హనుమాండ్ల లింగయ్య (కరీంనగర్), ఎ రాజలింగయ్య (ఎల్లంపెల్లి)ను సన్మానించారు. కార్యక్రమంలో భారత స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాల వేదిక జాతీయ అధ్యక్షుడు బోయినపల్లి హనుమంతరావు పాల్గొన్నారు.

పలువురు పోలీసులకు సేవా పతకాలు

కరీంనగర్ క్రైం, ఆగస్టు 15: పోలీస్ కమిషనరేట్‌లో పనిచేస్తున్న అడిషనల్ డీసీపీ స్థాయి నుంచి కానిస్టేబుల్ స్థాయి వరకు పలువురు పోలీసు అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సేవా పతకాలను ప్రకటిం చింది. పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వారికి పతకాలు అందజేశారు. కరీంనగర్‌లో పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన అడిషనల్ డీసీపీ జి రాజు మహోన్నత సేవా పతకం అందుకున్నారు. ఏసీపీ మాధవి, గతంలో కరీంనగర్ రూరల్ ఏసీపీగా పనిచేసి బదిలీ అయిన టి కరుణాకర్ రావు, సిటీ స్పెషల్ బ్రాంచ్‌లో ఎఎస్ఐగా పనిచేస్తున్న ఎన్ శ్రీనివాస్ ఉత్తమ సేవా పతకాలను అందుకున్నారు. సీఎస్‌బీలో పనిచేస్తున్న ఏఎస్ఐ పొలసాని విజయేందర్ రావుకు మహోన్నత సేవా పతకం లభించింది. ట్రాఫిక్ ఏఎస్ఐ ఎస్ సదాశివ్, మహిళా ఠాణా ఏఎస్ఐ కిషన్ ఉత్తమ సేవా పతకానికి ఎంపికయ్యారు. కరీంనగర్ వన్ టౌన్ ఏఎస్ఐ ఎండీ చాంద్ పాషా, ట్రాఫిక్ ఎస్ఐ డి రమణారెడ్డి సేవా పతకాలను పొందారు. సీసీఎస్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఠాకూర్ సురేందర్ పాల్‌సింగ్, హెడ్ క్వార్టర్‌లో పనిచేస్తున్న ఎం సంపత్, సీఎస్‌బీలో పనిచేస్తున్న ఎన్ నరసింహ, రామడుగు హెడ్ కానిస్టేబుల్ ఎన్ భూమయ్య, సీసీఎస్ హెడ్ కానిస్టేబుల్ ఎండీ హసనుద్దీన్ ఉత్తమ సేవా పతకాలను అందుకున్నారు. హెడ్ కానిస్టేబుల్స్ పి పరమేశ్వర్, ఎన్ రామ్మోహన్, వెంకటరమణమూర్తి, సి యుగేందర్, ఎస్ శంకర్, ఎస్ జాన్, వేణు, సుధాకర్, మల్లేశం, జి గణపతి, కానిస్టేబుల్ ఉదయ, మురళీధర్లు సేవా పథకాలకు పొందారు. కె గంగరాజు ఉత్తమ సేవా పతకాన్ని మంత్రి చేతులమీదుగా తీసుకున్నారు.



మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా మహోన్నత సేవా పతకం అందుకుంటున్న అదనపు డీసీపీ రాజు

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

మా చిత్రంలో నటించే అవకాశం

AJH-002572

3+2 స్కీం కలదు

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు. చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.

పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి

కరీంనగర్ :- సెల్ : 99854 10640
జగిత్యాల :- సెల్ : 99854 11262
మెట్‌పల్లి :- సెల్ : 70131 42966
వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063
పెద్దపల్లి :- 95509 00238

సినిమా వార్తల కోసం www.andhrajyothy.comను క్లిక్ చేయండి

తల్లిని పట్టించుకోని కుమారులపై కేసు

మానకొండూర్, ఆగస్టు 15: తల్లిని భోజనం పెట్టకుండా పట్టించుకోని కుమారులపై గురువారం కేసు నమోదు చేసినట్లు సీఐ సదన్‌కుమార్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన వడ్లూరి మల్లమ్మ (75) భర్త కనుకయ్య రెండేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. అందరికీ పెళ్లిళ్లు చేశారు. కనుకయ్య సింగరేణిలో ఉద్యోగం చేశాడు. రిటైర్డు అయిన అనంతరం స్వగ్రామంలో రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేసి వ్యవసాయం చేస్తు కుటుంబాన్ని పోషించుకునేవాడు. వృద్ధాప్యం రావడంతో ఇద్దరు కుమారులు వడ్లూరి కిష్టయ్య, వడ్లూరి కిరణ్‌కు చెరో ఎకరం భూమితో పాటు ఇల్లును సైతం సమానంగా పంపిణీ చేశాడు. తండ్రి మృతి చెందడంతో తల్లికి చెరో నెల భోజనం పెట్టాలని నిర్ణయించారు. పెద్ద కుమారుడు గ్రామంలోనే ఉంటున్నాడు. చిన్న కొడుకు ఉపాధి నిమిత్తం హైదరాబాద్‌లో కుటుంబంతో ఉంటున్నారు. చిన్న కొడుకుకు ఇచ్చిన ఇం ట్లోనే చిన్న గదిలో మల్లమ్మ ఉంటు న్నది. కాగా కుమారులు కొద్ది రోజులుగా భోజనం పెట్టకపోవడమే కాకుండా ఇంటి నుంచి గెంటివేశారు. దీంతో మల్లమ్మ ఆరుబయటనే ఆహారం లేకుండా ఉంటుందని గ్రామస్థులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సీఐ సదన్‌కుమార్ గురువారం గ్రామానికి వెళ్లారు. మల్లమ్మ భర్త కనుకయ్య ఫొటోను చూపిస్తూ సీఐ ఎదుట విలపించింది. ఇంటికి వేసిన తాళాలను గ్రామస్థులు పగులగొట్టారు. ఈ ఇంటిలోనే ఉండాలని వృద్ధురాలికి సీఐ సూచించారు. అనంతరం గ్రామంలో ఉ న్న పెద్ద కొడుకుకు సీఐ కౌన్సెలింగ్ నిర్వహించారు. వృద్ధురాలి మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

రైస్ మిల్లు నిర్మాణం చేపట్టొద్దు

- రైతుల ఆందోళన

శంకరపట్నం, ఆగస్టు 15: మండలంలోని ఆముదాలపల్లిలో రైస్ మిల్లు నిర్మాణం చేపట్టొద్దని సమీప రైతులు గురువారం ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా దొంగల తిరుపతి, ఎర్ర సంపత్ తదితరులు మాట్లాడుతూ ఆముదాలపల్లి గ్రామానికి చెందిన గాజుల శ్రీనివాస్ ఈ మధ్య 271 సర్వే నంబర్‌లో సుమారు ఎకరం స్థలం కొనుగోలు చేశారని చెప్పారు.. రైస్ మిల్లు నిర్మాణం చేపట్టేందుకు పర్మిషన్ కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. కాగా రైస్‌మిల్లు నిర్మాణం చేపట్టే 271 సర్వే నంబర్‌ను అనుకొని 269/ఏ/2 ఇంటి నిర్మాణం కోసం గతంలో నాలా పర్మిషన్ తీసుకున్నట్లు చెప్పారు.. ఆ స్థలంలో ఇల్లు నిర్మాణం చేసుకుంటామన్నారు. ఇళ్ల స్థలాల పక్కకు రైసమిల్లు నిర్మాణం చేపడితే కాలుష్యంతో తాము ఇబ్బంది పడతామన్నారు. ఈ సమీపంలో గతంలోని బండ్ల బాటను పెద్ద బాటగా చూపించి అనుమతులు పొందుటకు ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపించారు. అధికారులు స్పందించి రైస్‌మిల్లు నిర్మాణం చేపట్టకుండా అనుమతులు నిలిపివేయాలని వారు కోరారు.

ఆవు దాడిలో పలువురికి గాయాలు

కోల్‌సిటీ, ఆగస్టు 15: గోదావరిఖని తిలక్‌నగర్, విఠల్‌నగర్‌లలో గురువారం ఓ ఆవు జనంపై దాడి చేసింది. రేబిస్ వ్యాధికి గురైన ఈ ఆవు జనంపై దూసుకువచ్చి దాడి చేసింది. దీంతో పలువురికి గాయాలయ్యాయి. మూడు డివిజన్లకు చెందిన సుమారు 50మంది ఈ ఆవును బంధించేందుకు నానా తంటాలు పడ్డారు. కార్పొరేషన్ శానిటేషన్ సిబ్బంది గోవుల రక్షణ చేసే ఒక స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఎట్టకేలకు దానిని బంధించి ఇందిరానగర్‌కు తరలించారు. అగాయి ఆవులపై పిచ్చి కుక్కలు దాడి చేయడం వల్ల అవి రేబిస్ వ్యాధికి గురవుతున్నాయి. ఒక్క వారంలోనే ఈ తరహా మూడు ఘటనలు చోటు చేసుకున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

శంకరపట్నం, ఆగస్టు 15: శంకరపట్నం మండలం మొలంగూర్ శివారులో కరీంన గర్-వరంగల్ రహదారిపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో విద్యా ర్థి మృతి చెందాడు. ఈ ప్రమాదంలో మరో యువకుడు గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన గౌరవేణి ప్రశాంత్ బుధవారం రాత్రి తన బైక్ పైన అదే గ్రామానికి చెందిన చల్లూరి నిఖిల్ (15)ను తీసుకొని పెట్రోల్ కోసం మొలంగూర్ ఎక్స్ రోడ్ వద్ద ఉన్న బంక్‌కు వెళ్లారు. ప్లాస్టిక్ సీసాలో పెట్రోల్ తీసుకుని తిరిగి వెళ్తున్నప్పుడు ప్రశాంత్ తన బైక్‌ను అతివేగంగా అజాగ్రత్తగా నడపడంతో బైక్‌పైన వెనకాల కూర్చున్న చల్లూరి నిఖిల్ రోడ్డుపైన పడిపోయాడు. తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. నిఖిల్ తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ కొత్తపల్లి రవి తెలిపారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

జమ్మికుంట, ఆగస్టు 15: జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనిలో ఐదు లక్షల నిధులతో చేపట్టే సీసీ రోడ్డు పనులను కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ పనులు త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు.

MASS MAHA BLOCKBUSTER నేడే చూడండి



సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
రాజధాని 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | జగదాంబ 70ఎంఎం ఎ/సి - ఘట్‌కేసర్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

DOUBLE BLOCK BUSTER నేడే చూడండి



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 7.20,11.00,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30

SUPER HIT నేడే చూడండి



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 2.45,6.45,9.45 | రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 6.15,9.15
తార్నాక 70 - ఇసిఐఎల్ 6.15,9.15 | సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 6.30pm | స్వప్న 70 - కాటేదాన్ 9.00pm
GEETHA FILM DISTRIBUTORS

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
భ్రమరాంబ 70ఎంఎం - కూకట్‌పల్లి | మేఘా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ | వెంకటరమణ పద్మావతి - కాచిగూడ
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ | తార్నాక 70ఎంఎం - ఇసిఐఎల్ | సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ | స్వప్న 70ఎంఎం - కాటేదాన్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

ఇండియన్ పోలీస్ మెడల్ అందుకున్న హెడ్ కానిస్టేబుల్



ముఖ్యమంత్రి చేతులమీదుగా మెడల్‌ను అందుకుంటున్న శ్రీనివాస్

కరీంనగర్ క్రైం, ఆగస్టు 15: అత్యుత్తమ సేవలు అందించిన పోలీసులకు అందించే ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్(ఐపీఎం)ను కరీంనగర్ ఇంటెలిజెన్స్ విభాగంలో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ ఉండింటి శ్రీనివాస్ గురువారం హైదరాబాద్‌లో స్వాతంత్ర్య వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. మానకొండూర్‌కు చెందిన శ్రీనివాస్ కానిస్టేబుల్‌గా పోలీసుశాఖలో చేరి ఇప్పటి వరకు సేవా పథకం, 26 క్యాష్ రివార్డులు, 18 జీఎస్ఇలు, 1 కమాండేషన్, 9 ప్రశంసా పత్రాలు అందుకున్నాడు. ధర్మపురి, కరీంనగర్ టూటౌన్, అడవి ముత్తారం, పోత్కపల్లి, కరీంనగర్ వన్‌టౌన్, స్పెషల్ బ్రాంచ్ కరీంనగర్, స్పెషల్ బ్రాంచ్ సిరిసిల్ల, గంభీరావుపేటలో పనిచేశాడు. ప్రస్తుతం కరీంనగర్ ఇంటెలిజెన్స్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు.

గోదావరిఖని బస్టాండ్ కాలనీలో వివాదం

- ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ మధ్య గొడవ



దాడిలో గాయపడిన జనగామ స్వప్న

కోల్‌సిటీ, ఆగస్టు 15: గోదావరిఖని బస్టాండ్ కాలనీలో బుధవారం రాత్రి వివాదం చోటు చేసుకుంది. ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, ఐఎన్‌టీ యూసీ నాయకురాలు జనగామ స్వప్న మధ్య గొడవ జరిగింది. పరస్పర దూషణలు, దాడుల వరకు పరిస్థితి వెళ్లింది. ఈ గొడవలో జనగామ స్వప్న తలకు రక్తగాయమైంది. తనపై ఏఐటీయూసీ నాయకులు మడ్డి ఎల్లయ్య, విజయ్, రమేష్, శ్రీనివాస్‌రెడ్డి దాడి చేసినట్టు బాధితురాలు ఆరోపించింది. కాగా తన నివాసంలో బంధువుల కుటుంబ వివాదంపై మాట్లాడుతుండగా స్వప్న అక్కడికి వచ్చి గొడవ చేసిందని ఏఐటీయూసీ నాయకులు మడ్డి ఎల్లయ్య తెలిపా రు. ఇరు వర్గాలు పరస్పరం గోదావరిఖని వన్‌టౌన్‌లో ఫిర్యాదు చేశాయి. విచారణ జరుపుతున్నట్టు సీఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

హెల్త్ అసిస్టెంట్ వేధిస్తున్నాడని పెట్రోల్ పోసుకున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగి



ఒంటిపై పెట్రోల్ పోసుకున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగి విజయ్‌కుమార్

కోల్‌సిటీ, ఆగస్టు 15: పెద్దపల్లి జిల్లా రామగుండం కార్పొరేషన్ శానిటేషన్ విభాగంలో పనిచేసే అవుట్ సోర్సింగ్ ఉద్యోగి విజయ్‌కుమార్ గురువారం ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు యత్నించాడు. నగరపాలక సంస్థలో డీజిల్ బాధ్యతలు చూసే హెల్త్ అసిస్టెంట్ తనను వేధిస్తున్నాడని ఆరోపించాడు. గురువారం స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా కార్యాలయ ఆవరణలో మేయర్ అనీల్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగిస్తుండగా అక్కడికి చేరుకున్న విజయ్‌కుమార్ ఒంటిపై పెట్రోల్ పోసుకున్నాడు. వెంటనే పక్కన ఉన్న శానిటేషన్ ఉద్యోగులు, కార్మికులు అడ్డుకుని దూరంగా లాక్కువెళ్లారు. తనను హెల్త్ అసిస్టెంట్ కిరణ్ కుమార్ నానా రకాలుగా వేధిస్తున్నాడని, ట్రాలీ డ్రైవర్ అయిన తనకు ట్రాలీ ఇవ్వకుండా పలు ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఆరోపించాడు. ఒకరోజు రామగుండం, ఒక రోజు యైటింక్లయిన్‌కాలనీ అంటూ ఇష్టానుసారంగా పంపుతున్నాడని, డబ్బులు ఇచ్చిన వారికి డ్రైవర్ జాబితాలో వేతనాలు ఇచ్చి తనకు మాత్రం వేతనాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. అలాగే ఈ విషయమై రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణకు విజయ్ కుమార్ ఫిర్యాదు చేశారు. సమస్యను పరిశీలించి తగిన న్యాయం చేయాలని ఆయన మేయర్ బంగి అనీల్ కుమార్‌కు సూచించారు.

కోలాహలంగా తీజ్ పండుగ

గంభీరావుపేట, ఆగస్టు 15: రాజన్న సిరిసిల్ల జిల్లా, జగిత్యాల జిల్లాల్లో పలు చోట్ల గురువారం తీజ్ పండుగను కోలాహలంగా నిర్వహించారు. గంభీరావుపేట మండలం లింగన్నపేటతండ, జగదాంబతండాల్లో గురువారం తీజ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గోధుమలతో చేసిన తీజ్‌ను తొమ్మిది రోజుల పాటు పూజిస్తారు. తొమ్మిది రోజుల అనంతరం సంప్రదాయంగా నృత్యాలతో వెళ్లి సమీప చెరువుల్లో గోదుమనారు తీజ్‌ను నిమజ్జనం చేశారు. పెద్ద సంఖ్యలో రెండు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: మండలంలోని తిమ్మాపూర్ తాండ గ్రామంలో గురువారం తండా ప్రజలు తీజ్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు నృత్యాలు, ఆటపాటలు అకట్టుకున్నాయి. మహిళలు ఎంతో నిష్టతో గోధుమ గడ్డిని పెంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూడ శ్రీకాంత్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు దూదిగం గంగాధర్, కిసాన్ సెల్ అధ్యక్షులు క్యాతం తిరుపతిరెడ్డి, నాయకులు మహిపాల్ నాయక్, శేఖర్‌రెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

కథలాపూర్: మండలంలోని రాజారాం తండాలో గురువారం జరిగిన తీజ్ ఉత్సవాల్లో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గిరిజనుల సాంప్రాదాయ పండగ తీజ్ వేడుకలను నిర్వహించారు. ఎమ్మెల్యేకు గిరిజ నులు ఘన స్వాగతం పలికారు. మొలకెత్తిన విత్తనాలను తలపై పెట్టుకుని ఊరి చివర దాకా చిన్నారులు, మహిళలు డప్పు చప్పుళ్లతో చేరుకున్నారు. కార్యక్రమంలో నాగరాజు, తిరుపతినాయక్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



రాజారాం తండాలో తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న విప్ ఆది శ్రీనివాస్



తిమ్మాపూర్ తండాలో తీజ్ ఉత్సవాలు నిర్వహిస్తున్న మహిళలు



లింగన్నపేటలో తీజ్‌ను ఊరేగిస్తున్న యువతులు

కాకతీయ కాలువకు కొనసాగుతున్న నీటి విడుదల



శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో నీటి నిల్వలు

జగిత్యాల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి కాకతీయ కాలువకు నీటి విడు దలను గురువారం అధికారులు కొనసాగించారు. ప్రాజెక్టు నుంచి కాకతీయ కాలువకు 3,000 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ఎస్సారెస్పీలోకి 4,303 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. ప్రాజెక్టులో ప్రస్తుతం 48.07 టీఎంసీల నీరు నిల్వ ఉంది. మిషన్ భగీరథ, సాగు నీటి కాలువలు, ఇతర అవసరాలకు 4,303 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

మిడ్ మానేరులోకి ఎత్తిపోతలు

పెద్దపల్లి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి మిడ్ మానేరులోకి ఎత్తిపోతలు కొనసాగుతున్నాయి. గురువారం సాయంత్రం వరకు ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతం నుంచి 1,537 క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా నంది, గాయత్రి పంప్‌హౌస్‌ల ద్వారా మిడ్ మానేరులోకి ఒక మోటార్ ద్వారా 3,150 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోస్తున్నారు. ఎన్టీపీసీకి, హైదరాబాద్, ఆయా నియోజకవ ర్గాల ప్రజల తాగు నీటి అవసరాల కోసం 452 క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 20.175 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 13.824 టీఎంసీల నీళ్లు మాత్రమే ఉన్నాయి. ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో వర్షాలు లేక వరద తగ్గుముఖం పట్టడంతో కేవలం ఒక మోటార్ నుంచే నీటిని ఎత్తిపోస్తున్నారు.

లారీపై నుంచి పడి హమాలీ మృతి

సుల్తానాబాద్, ఆగస్టు 15: గోదాములో పనిచేసే ఓ హమాలీ రాత్రి గదిలో ఉక్కపోత భరించలేక లారీపై పడుకొని నిద్రపోయాడు. ప్రమాదవశాత్తు నిద్రలో కింద పడడంతో తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో మృతిచెందాడు. సుల్తానాబాద్ పట్టణంలోని రైల్వే స్టేషన్ పక్కనున్న ఓ గోదాములో బీహార్‌కు చెందిన నీతూ కుమార్ సదా(22) అనే హమాలీ పని చేస్తున్నాడు. బుధవారం రాత్రి గోదాం ఆవరణలో ఉన్న కార్మికుల గదిలో ఉక్కపోతగా ఉండడంతో గోదాం ఆవరణలో ఉన్న ఓ లారీపై పడుకున్నాడు. నిద్రలో లారీపై ఉన్న కవర్ జారీ అతను కిందపడడంతో తలకు బలమైన గాయమైంది. స్థానికంగా చికిత్స అనంతరం అతడిని ఎంజీఎంకు తరలిస్తుండగా గురువారం మృతిచెందాడు. తండ్రి త్రిభువన్ సదా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడు..

సుల్తానాబాద్, ఆగస్టు 15: ప్రేమ విఫలమై ఓ యువకుడు ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. ఐదు రోజుల తర్వాత ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. సుల్తానాబాద్ మున్సిపాలిటీ విలీన గ్రామమైన సుగ్లాంపల్లికి చెందిన చెలకల వినయ్(21) ఈనెల 9న పురుగుల మందు తాగాడు. ఈ మేరకు ఓ సెల్ఫీ వీడియో కూడా సోషల్ మీడియాలో పెట్టాడు. కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రిలో చేర్పించగా, చికిత్స పొందుతూ ఐదు రోజుల తర్వాత బుధవారం మృతి చెందాడని ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు.

స్వగ్రామానికి చేరిన మృతదేహం



శ్రీనివాస్‌గౌడ్ (ఫైల్)

కోరుట్ల రూరల్, ఆగస్టు 15: మండలంలోని యూసుఫ్ నగర్ గ్రామానికి చెందిన ఉత్కం శ్రీనివాస్‌గౌడ్(49) మృతదేహం గురు వారం స్వగ్రామానికి చెరుకుంది. ఉత్కం శ్రీనివాస్ గౌడ్ ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశమైన గత ఆరు నెలల క్రితం అప్పు చేసి దుబాయికి వెళ్లాడు. గత నెల రోజుల క్రితం శ్రీనివాస్ గౌడ్ అక్కడ ఎండదెబ్బ తగి మృతి చెందినట్లు అతని స్నేహితులు, తోట కార్మికులు ఇంటికి ఫోన్ ద్వార సమాచారం అందించారు. గల్ఫ్ కార్మిక సంఘ ఆధ్వర్యంలో మృతదేహం నెల రోజుల తరువాత స్వగ్రామానికి చెరుకుంది. స్వగామానికి శ్రీనివాస్ మృత దేహం రావడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల రోదనలు మిన్నాటాయి. శ్రీనివాస్ గౌడ్ అంతక్రియలు స్నేహితులు డబ్బులు ప్రోగ్ చేసి నిర్వహించారు. ఉపాదికి 6 నెల క్రితం వెల్లిన శ్రీనివాస్ మృత దేహంగా రావడంతో ఆ గ్రామంలో విషాదం నింపింది. శ్రీనివాస్ కుటుంబంను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గ్రామస్థులు కొరుతున్నారు. శ్రీనివాస్‌కు బార్య సుమలతతో పాటు కుమార్తె వైష్ణవి డీగ్రీ, అర్షవర్థన్ కుమారుడు తొమ్మిదో తరగతి చదువుతున్నాడు.

ఫోన్ పే ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చు

గణేశ్‌నగర్, ఆగస్టు 15: విద్యుత్ వినియోగదారులు ఇకపైన ఫోన్ పే, భీమ్ యాప్‌ల ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని టీజీ ఎన్పీడీసీఎల్ ఎస్ ఈ గంగాధర్ తెలిపారు. బీబీపీఎస్ సర్వీస్ వారితో ఒప్పందం కుదుర్చుకున్నామని పేర్కొన్నారు. వినియోగదారులు గమనించాలని సూచించారు.

పాఠశాలకు ఫర్నిచర్ అందజేత

గన్నేరువరం, ఆగస్టు 15: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-99లో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు గురువారం వారు చదువుకున్న పాఠశాలకు 40వేల విలువ గల కంప్యూటర్, పోడియం, కార్పెట్లను గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎచ్ఎం రామయ్యకు అందజేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు ఐలయ్య అంజయ్య, రమేశ్, లక్ష్మణ్, ప్రభాకర్, రాము, ధీమంత్, శేఖర్, సునంద్, నర్సింహారెడ్డి, మల్లారెడ్డి, మధు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

చెల్లెలిపై అన్న దాడి

- ప్రేమ వ్యవహారంలో అనుమానంతోనే...

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 15: మండలంలో ఓ వ్యక్తితో ప్రేమ వ్యవహారం నడిపిస్తుందన్న అనుమానంతో చెల్లెలిపై అన్న కర్రతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. మెట్ పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండలం గాంధీనగర్‌కు చెందిన బోదసు మానస ఇబ్రహీంపట్నం మండలం అమ్మక్క పేట గ్రామ శివారులో బ్యాంక్ సెక్టార్‌కు సంబంధించిన వాటిలో కోచింగ్ తీసుకుం టోంది. మానస అన్న రాజు కూడా అదే సెంటర్‌లో కోచింగ్ తీసుకుంటున్నాడు. కొంత కాలంగా చెల్లెలి వ్యవహార శైలిపై అనుమానం వచ్చిన అన్న, చెల్లెల్ని పలుమార్లు మం దలించాడు. గురువారం స్వాతంత్ర్య వేడుకలు ముగించుకుని ఇంటికి వెళ్తున్న క్రమంలో మండలంలోని సత్యక్కపల్లె గ్రామ శివారులోని వరద కాలువ వైపు చెల్లెల్ని ద్విచక్ర వా హనంపై ఎక్కించుకుని నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి చెల్లెలిలో గొడవకు దిగాడు. కోపంతో చెల్లె తలపై కర్రతో తీవ్రంగా కొట్టి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. తలపై తీవ్ర గాయాలు కావడంతో ప్రాణం పోయిందనుకుని వదిలేసి పరారయ్యాడు. అటుగా వెళ్తున్న రైతులు యువతిని చూసి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అక్కడకు చేరుకుని యువతిని నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి పరిశీలించారు. యువతి తండ్రి రాములు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ తెలిపారు. దాడి చేసిన రాజు పరారీలో ఉన్నట్లు సీఐ తెలిపారు.

అనారోగ్యంతో కౌన్సిలర్ మృతి



మర్రి పోచయ్య(ఫైల్)

మెట్‌పల్లి, ఆగస్టు 15(ఇబ్రహీంపట్నం): మెట్‌పల్లి పట్టణానికి చెందిన 14వ వార్డు కౌన్సిలర్, బీజేపీ సీనియర్ నాయకులు మర్రి పోచయ్య గురవారం అనారోగ్యంతో మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మర్రి పోచయ్య కొంత కాలంగా అనా రోగ్యంలో బాధపడుతున్నాడు. ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో వైద్యం కోసం హైదరా బాద్‌లో ఓ ప్రవైట్ ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. చికిత్స పొందుతున్న పోచయ్య పరిస్థితి విషమించి గురువారం మృతి చెందినట్లు తెలిపారు. పోచయ్య మృతితో పట్టణంలో, వార్డులో విషాదచాయలు అలుముకున్నాయి. పార్టీలో గుర్తింపు తెచ్చుకున్నారు. మర్రి పోచయ్య మరణం పార్టీకి తీరని లోటు అని బీజేపీ నాయకులు డాక్టర్ రఘు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు రమేష్, బీజేవైఎం నాయకులు నవీన్, అర్మూర్ రంజిత్ తెలిపారు.

మాంసం దుకాణాల తనిఖీలు

కోల్‌సిటీ, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవం రోజు మాంసం విక్రయాలు జరుపుతున్న మటన్, చికెన్ దుకాణాలపై గురువారం రామగుండం నగరపాలక సంస్థ పారిశుధ్య సిబ్బంది తనిఖీలు జరిపారు. ఈ సందర్భంగా దుకాణాల నుంచి 10కిలోల మాసం, నాలుగు వెయింగ్ మిషన్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మాంసాన్ని పంచనామా చేసి పూడ్చివేశారు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నాగభూషణం, సునీల్ పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ ఉద్యోగులకు ఉత్తమ అవార్డులు



సీఎండీ వరుణ్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ఏడీఈ రాజు


కరీంనగర్ రూరల్, ఆగస్టు 15: ఉత్తర విద్యుత్ పంపిణీ ఆధ్వర్యంలో గుర్తించిన కరీంనగర్ మండల పరిధిలోని ఉత్తమ ఉద్యోగులకు గురువారం హన్మకొండలోని విద్యుత్‌భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డులను అందజేశారు. కరీంనగర్ రూరల్ డివిజన్ పరిధిలో ఉత్తమ ఏడీఈ కొలుపుల రాజు, బొమ్మకల్ ఏఈ తిరుపతి, మొగ్దుంపూర్ ఏఈ నరేష్‌లకు సీఎండీ వరుణ్‌రెడ్డి ప్రశంసాపత్రాలతో పాటు అవార్డులను అందజేశారు. విద్యుత్ సమస్యలను సకాలంలో పరిష్కరించడంతో పాటు వినియోగ దారులకు సేవలందించిన డిస్కం నుంచి ఉత్తమ ఉద్యోగులుగా బహుమతులు పొందిన ఏడీఈ రాజు, ఏఈ తిరుపతి, నరేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

ఇంట్లో ప్రార్థనలు..అడ్డుకున్న స్థానికులు

కరీంనగర్ క్రైం, ఆగస్టు 15: తీగలగుట్టపల్లిలోని ఆర్టీసీ కాలనీ రోడ్‌నంబర్-7లో గురువారం ఒక ఇంటిలో కొందరు ప్రార్థనల పేరిట పెద్దగా మైక్ సౌండ్ పెట్టి ఇబ్బంది కలిగిస్తున్నారని స్థానికులు అడ్డుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్ళి స్థానికులకు ఇబ్బంది కలిగిస్తున్న వారిని అక్కడి నుంచి పంపించి వేశారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ పట్టివేత

సుల్తానాబాద్, ఆగస్టు 15: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీని సుల్తానాబాద్ పోలీసులు గురువారం పట్టుకున్నారు. మండలంలోని నర్సయ్యపల్లిలో ఈ ఇసుక లారీని పట్టుకున్నామని, ఇది ఎక్కడ నుంచి తరలిస్తున్నారనే విషయమై విచారణ జరుపుతున్నామని సీఐ సుబ్బారెడ్డి తెలిపారు. లారీని పోలీస్ స్టేషన్‌కు తరలించి డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు.







ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు

కరీంనగర్ టౌన్, ఆగస్టు 15: వివిధ రంగాల్లో సేవలందిస్తున్న అధికారులు, ఉద్యోగులు, సామాజిక సేవా కార్యకర్తల సేవలకు గుర్తింపుగా విశిష్ట సేవా పురస్కారాలు, ప్రశంసాపత్రాలను అందజేశారు. గురువారం స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, వాణిజ్య పన్నులశాఖ మంత్రి శ్రీధర్‌బాబు, కలెక్టర్ పమేలా సత్పతి, సీపీ అభిషేక్ మొహంతి ప్రశంసాపత్రాలను అందజేశారు. ప్రశంసాపత్రాలు అందుకున్న వారి వివరాలు..

● రెవెన్యూ శాఖలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కార్యాలయంలో ఈ వసంత్ కుమార్, కె మనోజ్‌రెడ్డి, ఎస్ వేణు గోపాల్, ఆర్ వేణు, టి నాగశివ, కలెక్టర్ కార్యాలయంలో జి సంపత్, కె జమున, డి శశిశ్రీ, ఎస్ సుధారాణి, వి అంజన్‌కుమార్, ఎస్ రమేశ్, జి ప్రశాంత్, ఎస్ సంపత్, వెంకటరాజన్న, ఆంజ నేయులు, ఎస్ కావ్య, సంజీవ్, కె వసంత, జి కిరణ్‌కుమార్, బి రాజ్‌కుమార్, పి రజని, డి రాజేశ్వరి, అంజయ్య, భరత్, హుజురాబాద్ డివిజన్‌కు చెందిన పి సాయికృష్ణ, సయ్యద్ నిజాముద్దీన్, పి రాము.

● రీజినల్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో షకీల్, డి అశోక్, జిల్లా జైలులో ఎ శ్రీనివాస్, ఎండీ హబీబ్, వి నరేందర్‌రావు, ఎస్‌సీసీలో బ్రహ్మన్నగారి శ్రావణ్‌కుమార్, పీటీసీలో బి రామానుజం, ఎ హరిప్రియ, ఎండీ షాబుద్దీన్, ఎన్ మోహన్, కె తిరుపతి, జె సదానందం, పి స్వామి, బి రాజయ్య, కె రవికుమార్, రీజినల్ ఇంటలిజెన్సులో కె మునీందర్‌రెడ్డి, ఎ గంగాధర్, మీర్జా మహ్మద్ బేగ్

● జిల్లా ఆసుపత్రిలో డాక్టర్ ఎ రాజేందర్‌రెడ్డి, ఎ జగన్నాథం, ఎం సరిత, డి విజయభాస్కర్‌రెడ్డి, కుమారస్వామి, జహీర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డాక్టర్ శైలేందర్, డాక్టర్ మనోహర్, డాక్టర్ మహోన్నత, డాక్టర్ సురేశ్ , ఐ పద్మ , ఆర్ సులోచన, కె సుజాత, కె అనురాధ, ఎం అంజనీగౌడ్, జిల్లా జనరల్ హాస్పిటల్ డాక్టర్ దీప, డాక్టర్ ఎ కల్యాణి , డాక్టర్ ఎం అనూష, డాక్టర్ జె నవీన , డాక్టర్ అశోక్, డాక్టర్ ఆదిత్య, డాక్టర్ రవి ప్రవీణ్‌రెడ్డి, ఆర్ భారతి, కె జమునరాణి, టి శ్రీమన్నారాయణ, ఎ వెంకటేశ్ , కె వందన, ఎండీ నుమాన్‌అహ్మద్ , టి మధుకర్, గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో డాక్టర్ కె కరుణశ్రీ, గుండేటి రమేశ్.

● సివిల్ సప్లయిస్ కార్యాలయంలో టి.మహేశ్, టీఎస్‌సీఎస్‌ఎల్ జిల్లా మేనేజర్ కార్యాలయంలో ఎస్ సాయికుమార్, కె సంతోష్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డు కార్యాలయంలో డి లక్ష్మి, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ మైనింగ్ కార్యాలయంలో సీహెచ్ సారంగపాణి, జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో పి ముకుందరెడ్డి, కె సురేశ్, ఎస్ శ్రీనివాస్, అగ్నిమాపకశాఖ కార్యాలయంలో టి వేణుగోపాలస్వామి, ఇ ప్రభాకర్, బి బూదయ్య

● ఎస్‌పీడీసీఎల్ కార్యాలయంలో ఎం అరవింద్, ఎ విక్రమ్‌రెడ్డి, ఎం జగన్, ఎస్సీ డీఈ డీడీ కార్యాలయంలో ఎం చైతన్య, గిరిజన సంక్షేమ కార్యాలయంలో ఎ మంగ, బీసీ సంక్షేమ కార్యాలయంలో టి లచ్చయ్య, జడ్పీ సీఈవో కార్యాలయంలో పి శ్రీనివాస్‌రావు, కె స్వప్న, ఎస్ ప్రకాశ్, ఎల్ మమత, జిల్లా పంచాయతీ కార్యాలయంలో కె విజయ్‌కుమార్, పి తార, జి ప్రవీణ్, వై వేణుమాధవి, మాజిత్‌హుస్సేన్, ఎండీ నౌసీన్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ కార్యాలయంలో డి సింధుజ, పంచాయతీరాజ్ రీజియన్ కరీంనగర్‌లో వి అవినాష్, ఇంటర్మీడియట్ విద్యాశాఖ కార్యాలయంలో ఎం హేమలత, విద్యాశాఖ కార్యాలయంలో బి రాజు, ఐ రజనీష్, కె అనిల్, కె సత్యనారా యణ, గాజుల రవీందర్, కొత్తకొండ సత్యనారాయణ, టి సత్యనారాయణ, రాదండి సదయ్య, కేబీ శర్మ, జిల్లా గ్రంథాలయ సంస్థలో టి రాజమల్లు, శాతవాహన యూని వర్సిటీలో వై కిశోర్, టి రాజేశ్వరి, సీహెచ్ నర్సయ్య, ఎండీ ఫసియుద్దీన్, ఎన్‌వైకేలో పతంగా రాజ్‌కుమార్, సామాజిక సేవలో రాచమల్ల ప్రసాద్, పల్లెర్ల శ్రీనివాస్, బాలజీ, నోముల అంజయ్య, కోటూరి శంకర్, రేవెల్లి శంకర్

● నగరపాలక సంస్థ కార్యాలయం: స్వామి, ఎస్ వెంకటేశ్, బొల్లంపల్లి కొమురయ్య, వై.శ్రీనివాస్, నాగరాజు, తిరుపతి, కట్ల అంజమ్మ, మొగిలి ఎల్లమ్మ, జల్లి వెంకటి, సతీష్, సమ్మక్క, బి లక్ష్మణ్. కొత్తపల్లి మున్సిపల్ కార్యాలయంలో జేరిపోతుల శంకర య్య, చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలో ఎండీ బాబర్ అలీ, హుజురాబాద్‌లో ఎం కిషన్‌రావు, ఎండీ ఉస్మాన్ పాషా, డీఆర్డీఏ కార్యాలయంలో ఎం తిరుపతి, బి మోహన్, పి రమేశ్‌కుమార్, బి పూర్ణచందర్, రూరల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీలో ఎం శివకుమార్, ఎం భాగ్యలక్ష్మి, కె స్వప్న, డి రాజేశం, జి నర్మద, ఎం రాజేశం, ఎస్‌వీ రమణయ్య ఉపా ధి హామీలో... ఐ రజిత, ఇ రాధిక, పి సతీష్‌కుమార్, డి రమేశ్, టి సత్యప్రకాశ్, ఎస్ రాజు, మెప్మాలో శ్రీవాణి, టి శివకిరణ్, జేబీ గౌరి, ఎ కోమల, ఎం విజయ, టి ప్రమీల, కె సౌందర్య, జమ్మికుంట కేవీకేలో డాక్టర్ ఎల్ మహేశ్, కె సుప్రజ, జిల్లా మైనార్టీ సంక్షేమం శాఖలో కనపర్తి సురేశ్, 108లో జి.సతీష్‌రెడ్డి, ఎస్ అశోక్‌రెడ్డి.

● వ్యవసాయశాఖలో బండ రాజు, టి రాంప్రసాద్, డి భావన్, పి సాయినాథ్, ఎం కృష్ణ, జిల్లా ట్రెజరీ కార్యాలయంలో హమీద్ షాఖాన్, జి శశిధర్, ఎస్ అనిత, జి ప్రతిమ, ఇరిగేషన్ సర్కిల్‌నెంబర్-1 (ఎల్‌ఎండిలో) బి రమేశ్, బి రూప, బి మొగిలి, వి వీరబ్రహ్మం, పశుసంవర్ధకశాఖలో డాక్టర్ ఎం మనోహర్, ఎస్ సత్యనారాయణరావు, ఎం రమేశ్, ముఖ్య ప్రణాళికా కార్యాలయంలో యు తిరుపతి, ఎస్ రమేశ్, లీడ్ బ్యాంకు కార్యాలయంలో ఎస్ జయప్రకాశ్, జాజుల రాంచంద్రు, హరిపురి వంశీధర్, జి స్రవంతి, కేడీసీసీబీలో జి అనిత, డీడబ్ల్యూవోలో పి సునీత, కె సత్యమ్మ, ఎం వెంకటేశ్, ఎం మమత, ఎన్ జగన్మోహన్, కె నాగరాజు, ఎం కవిత, కె శ్రీలత, ఎ సంపత్, డి లక్ష్మి

● పౌరసంబంధాల శాఖలో ఎం వీరాంజనేయులు, ఏడీ చేనేత జౌళిలో పి అవనీకుమార్, మార్కెటింగ్ కార్యాలయంలో ఎం శ్రావణ్‌కుమార్, కె సుధీర్, బి రాజేశ్వరి, దేవాదాయశాఖలో బి శ్రీనివాస్, ఆర్టీఏలో కె వేణు, జిల్లా సహకారశాఖలో ఎస్పీ రూపేష్, ఎస్సీ కార్పొరేషన్‌లో ఎండీ అబ్దుల్ సప్దర్, ఆర్‌అండ్‌బీ ఈఈ కార్యాలయంలో బి శ్రీనివాస్‌రావు, పి సాయికృష్ణ, పి విజయ్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీలో డాక్టర్ ఎంఎల్‌ఎన్‌రెడ్డి, జిల్లా పంచాయతీ కార్యాలయంలో జి రాజగోపాల్, జి శ్రీనివాస్, ఆర్ శ్రీనివాస్, టి జమున, ఆర్ మొగిలి, అటవీశాఖ కార్యాలయంలో కె నర్సింగరావు, సీహెచ్ సంపత్, ఎస్ సాయిచరణ్.

● పోలీసుశాఖలో ఏఎస్పీ సీఐడీ కార్యాలయంలో టి సాయికుమార్, పి శ్రీనివాస్ రావు, ఎ ప్రదీప్‌కుమార్, బి కోటేశ్వర్, డి శ్రీధర్‌రెడ్డి, ఎం కుమారస్వామి, ఇ మహేశ్, కాశెట్టి ప్రసాద్, ఎం మనోహర్, సీహెచ్ శ్రీనివాస్, టి శ్రీనివాస్, జి కృష్ణకుమార్‌గౌడ్, బి కుమారస్వామి, వి శ్రీనివాస్, పి శ్రీనివాస్, వి లింగారెడ్డి, సీహెచ్ మధుసూదన్, సీహెచ్ భాస్కర్‌రెడ్డి, పి శ్రీనివాస్, కె చంద్రారెడ్డి, ఎన్ యుగేందర్, బి మధురిమ, సి రాజమౌళి, ఎండీ అలీమొద్దీన్, ఎన్ శ్రీనివాస్, బి రామన్, టి శ్రీనివాస్, యు రమేశ్, బి శ్రీలేఖ, అహ్మద్ మన్సూర్, పి వెంకటస్వామి, టి మహేశ్, ఎన్ రాజకిరణ్, పొద్దుటూరి శ్రీనివాస్, రాయబోసు, పి శంకర్, వి సంతోష్, టి తిరుపతి, వై రవికుమార్, కె రమేశ్, పి కృష్ణ, టి ఐలయ్య, ఎస్ రవి, బి రాజ్‌కుమార్, ఎం వేణుమాధవ్, గులాం దస్తగిరి, వి చంద్రమౌళి, ఉమమన్నానాస్, షేక్ అబ్దుల్లా ప్రశంసా పత్రాలను స్వీకరించారు.

ఘనంగా వొడితెల ప్రణవ్ జన్మదిన వేడుకలు

హుజూరాబాద్, ఆగస్టు 15: పట్టణంలో హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ జన్మదిన వేడుకలు గురువారం కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వొడితెల ప్రణవ్ కేక్ కట్ చేశారు.

జమ్మికుంట: గాంధీ చౌరస్తాలో వొడితల ప్రణవ్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఆయన కేక్ కట్ చేశారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న-కోటి ఆధ్వర్యంలో సన్మానించారు.

ఇల్లందకుంట: మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆల యంలో వొడితెల ప్రణవ్ గురువారం ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సంజీవ రెడ్డి, రాజిరెడ్డి, పెద్దికుమార్, రామారావు, రామకృష్ణ, సంపత్, వంగ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వీణవంక: మండల కేంద్రంలోని బస్టాండు కూడలిలో వొడితల ప్రణవ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కొమ్మిడి రాకేష్‌రెడ్డి ఆధ్వర్యంలో స్పందన అనాధ శరణాలయంలో అన్నదానం చేశారు.

తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా కార్యవర్గం

హుజూరాబాద్‌రూరల్, ఆగస్టు 15: తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా ఉద్యోగ సంఘం కార్యవర్గాన్ని గురువారం నియమించారు. గౌరవ అధ్యక్షులుగా వడ్లకొండ అనిల్‌కుమార్, దుర్గం మురళీగౌడ్, అధ్యక్షుడిగా దుగ్గల రాజు, ప్రధాన కార్యదర్శిగా పొద్దుపొడుపు శంకర్‌ను నియమించారు. ఉపాధ్యక్షులుగా రావుల తిరుపతి, ఎర్ర సురేష్, ఎండి నిజాముద్దీన్, కోశాధికారిగా పుల్ల శ్రావణ్‌కుమార్, ప్రచార కార్యదర్శిగా రావుల సాయికుమార్, గొల్లపల్లి శ్రీకాంతాచారి, సంయుక్త కార్యదర్శిగా దొగాల శ్రీధర్, గౌరవ సలహాదారులుగా మహాదేవుని శ్రీధర్, వొల్లాల వాణి, ఆవునూరి కోమల, తిరుపతిగౌడ్ నియామకమయ్యారు.

● సంక్షిప్త సమాచారం..

●కరీంనగర్ కల్చరల్: తెలంగాణ థియేటర్, మీడియా రెపర్టరీ, తెలంగాణ భాష, సాంస్కృతిక శాఖ తెలంగాణ ఐకాన్ పేరిట ఇచ్చే అవార్డుకు జిల్లా కేంద్రానికి చెందిన రాష్ట్ర విశ్వబ్రాహ్మణ అఫిషియల్స్ ప్రొఫెషనర్స్ అసోసియేషన్ ఫౌండర్, రాష్ట్ర కన్వీనర్ వేములవాడ ద్రోణాచారి ఎంపికయ్యారు.

●సుభాష్‌నగర్: గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తున్న రెనె ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ బంగారి స్వామి, డాక్టర్ రజనీప్రియదర్శినిలకు ప్రశంసాపత్రాలను ప్రకటించారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ప్రశంసాపత్రాలను విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్‌ఝా, ఎస్పీ అఖిల్‌మహాజన్ చేతుల మీదుగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవీంద్రాచారి, జనరల్ మేనేజర్ అరవింద్‌రావు అందుకున్నారు.

●కరీంనగర్ టౌన్: ఇంటింటా ఇన్నోవేటర్స్ కార్యక్రమంలో నగరంలోని భగత్‌నగర్ రావూస్ ఇంటర్నేషనల్ స్కూల్ 9వ తరగతి విద్యార్థిని బత్తుల మనోజ్ఞ వినూత్న ఆలోచన ఎంపిక కావడం పట్ల గురువారం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు, కలెక్టర్ పమేలా సత్పతి చేతల మీదుగా ఆమె అచీవ్‌మెంట్ సర్టిఫికెట్‌ను అందుకున్నారు. విద్యార్థిని మనోజ్ఞ, గైడ్ టీచర్ విజయేందర్‌ను రావూస్ పాఠశాల చైర్మన్ ప్రభాకర్‌రావు అభినందించారు.

మువ్వన్నెల జెండా రెపరెపలు


జాతీయ జెండాకు వందనం చేస్తున్న మేయర్ సునీల్‌రావు


ఐవిపై పాఠశాలలో విద్యార్థుల నుంచి వందనాన్ని స్వీకరిస్తున్న చైర్మన్ మహేష్


బిర్లా స్కూల్‌లో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న పాఠశాల చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి

కరీంనగర్ టౌన్, ఆగస్టు 15: నగరంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ యాదగిరి సునీల్‌రావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి హరిశంకర్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు, నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్‌తో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లా కోర్టు భవన సముదాయంలో జిల్లా జడ్జి బి ప్రతిమ జాతీయజెండాను ఆవిష్కరించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం, కలెక్టరేట్, జడ్పీ, కరీంనగర్ క్లబ్ ఆవరణలో జాతీయ జెండాలను కలెక్టర్ పమేలా సత్పతి ఎగురవేసి విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు.

●నగరపాలక సంస్థ కార్యాలయంలో మేయర్ యాదగిరి సునీల్‌రావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి, ఇన్‌చార్జి కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కమిషనర్ సువార్తతో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు.

●కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించగా మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, మాజీ మేయర్ డి.శంకర్, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లపు రమేశ్ పాల్గొన్నారు. టిడిపి ఎంపీ నియోజకవర్గ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు రొడ్డ శ్రీధర్, కల్యాడపు ఆగయ్య జెండాలను ఎగురవేశారు.

●ఎంఐఎం నగర కార్యాలయంలో నగర అధ్యక్షుడు, హజ్ కమిటీ సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్‌హుస్సేన్ జాతీయ జెండాను ఆవిష్కరించగా మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమి పాల్గొన్నారు.

●సిటీ కాంగ్రెస్ కార్యాలయం, సుడా కార్యాలయంలో చైర్మన్, సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించగా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పాల్గొన్నారు.

●కేడీసీసీబ్యాంకులో చైర్మన్ కొండూరి రవీందర్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించగా సీఈవో పాల్గొన్నారు. దికరీంనగర్ అర్బన్ బ్యాంకులో అదనపు కలెక్టర్, పీఏసీ చైర్మన్ కె.లక్ష్మికిరణ్ పతాకావిష్కరణ చేయగా, సీఈవో నునుగొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

●బీఆర్‌ఎస్ నగర కార్యాలయం, ఎంఆర్ మున్నూరుకాపు సంఘం, రాంనగర్ ఆటోయూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాలను బీఆర్‌ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఎగురవేశారు.

●సుస్మాస్వరాజ్ చౌరస్తాలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు బాస సత్యనారాయణరావు ఎగురవేశారు. విద్యానగర్‌లో జాతీయ జెండాను బీజేపీ నాయకులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ధర్మారం వెంకటస్వామి, నాయకులు నరహరి లక్ష్మారెడ్డి ఎగురవేశారు.

●ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకులో చైర్మన్ పెండ్యాల కేశవరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. వైశ్యభవన్‌లో సేవా కేంద్రం చైర్మన్ చిదుర సురేశ్ జాతీయ జెండాను ఎగురవేశారు.

●పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్షుడు నగునూరి రాజేందర్, నాయకులు కన్నకృష్ణ, శివనాథుల శ్రీను, ఏవి మల్లికార్జునతో కలిసి జాతీయ జెండాను ఎగురవేసి అల్పాహారం పంపిణీ చేశారు. గాంధీక్లబ్ ఆఫ్ కరీంనగర్‌లో అధ్యక్షుడు తాటికొండ భాస్కర్, కార్పొరేటర్ వంగల శ్రీదేవి పవన్‌తో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కోతిరాంపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం, మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈకార్యక్రమంలో అధ్యక్షురాలు చకిలం స్వప్న, పద్మాశ్రావణి పాల్గొన్నారు.

●జిల్లా కిరాణ అసోసియేషన్ కార్యాలయంలో ఆర్యవైశ్య సేవాదళ్ అధ్యక్షుడు ఎలగందుల మునీందర్ జాతీయ జెండాను ఎగురవేశారు. సర్వోదయ సేవా సమితి అధ్యక్షుడు పెద్ది లక్ష్మీనారాయణ సంస్థ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేయగా తోట లక్ష్మన్‌రావు, సామ నారాయణ, కొమురవెల్లి వెంకటేశం, పాత వెంకటనర్సయ్య పాల్గొన్నారు.

●వాసవీ వృద్ధుల ఆశ్రమంలో సంస్థ అధ్యక్షుడు చిట్టుమల్ల కొండయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యానగర్ శ్రీవాసవీ మాత ఆర్యవైశ్య అభ్యుదయ సంఘంలో అధ్యక్షుడు గజవాడ ఆంజనేయులు జాతీయ జెండాను ఆవిష్కరించగా, శ్రీరాంనగర్‌కాలనీలో అధ్యక్షుడు మాధవరావు జాతీయ జెండాను కాలనీ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. బోవెరా భవన్‌లో ఆయా సంస్థల అధ్యక్షుడు బోయినపల్లి హన్మంతరావు పతాకావిష్కరణ చేశారు.

●బీజేపీ సీనియర్ నాయకుడు పి.సుగుణాకర్‌రావు నగరంలోని పలు చోట్ల పార్టీశ్రేణులు ఏర్పాటు చేసిన జాతీయ జెండాలను నాయకులు గుగ్గిళ్లపు రమేశ్, దుర్గం మారుతి, మిర్యాల్‌కార్ ఆనంద్, నగునూరి లక్ష్మన్, అవుదూర్తి శ్రీనివాస్, శ్రీకాంత్‌తో కలిసి ఎగురవేశారు.

●విద్యానగర్‌లోని వినాయక చౌక్‌లో వినాయకనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరహరి లక్ష్మారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించగా ప్రతినిధులుపాల్గొన్నారు. 36వ డివిజన్‌లో బీజేపీ నాయకుడు ముప్పిడి సునీల్‌కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఆర్‌బీవీఆర్‌ఆర్ బీఈడీ కళాశాలలో అధ్యక్షుడు నరహరి జగ్గారెడ్డి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కార్పొరేటర్లు చాడగొండ బుచ్చిరెడ్డి, సరిళ్ళ ప్రసాద్, కచ్చు రవి, బండారు వేణు, కంసాల శ్రీనివాస్ జెండాలను ఎగురవేశారు.

●నగరంలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఆ సంస్థ అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. పారమిత విద్యాసంస్థల్లో చైర్మన్ డాక్టర్ ప్రసాద్‌రావు జాతీయ జెండాను ఎగురవేశారు. సిద్దార్థ విద్యాసంస్థ వివిధ ప్రాంతాల్లోని వారి శాఖల్లో అకాడమిక్ డైరెక్టర్ దాసరి శ్రీపాల్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. మానేరు విద్యాసంస్థల్లో చైర్మన్ కడారి అనంతరెడ్డి, డైరెక్టర్ కడారి సునీతారెడ్డి జాతీయ జెండాలను ఎగురవేశారు. భగవతీ-అర్విన్ ట్రీ పాఠశాలలో విద్యాసంస్థల చైర్మన్ బి.రమణారావు, కరస్పాండెంట్ బి.విజయలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించారు. సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో కరస్పాండెంట్ శ్రీనివాస్‌రావు జెండాను ఎగురవేశారు.

●వివేకానంద విద్యానికేతన్, అద్వైత ఇంటర్నేషనల్ స్కూల్‌లో చైర్మన్ సొగాని కొమురయ్య, అనుదీప్‌సొగాని ఆవిష్కరించారు. హనుమాన్‌నగర్ బ్లూబెల్స్ హైస్కూల్‌లో కరస్పాండెంట్ జంగ సునీతమనోహర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. వాల్మీకి నందిని పాఠశాలలో చైర్మన్ యాదగిరి శేఖర్‌రావు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. వింధ్యావాలి పాఠశాలలో చైర్మన్ రామవరం లక్ష్మీప్రకాశ్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించగా వైస్ చైర్మన్ పృథ్వీరావుతో పాటు ప్రిన్సిపాల్ పాల్గొన్నారు. ఇంగ్లీష్ యూనియన్ స్కూల్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకలకు పబ్లిక్ సివిల్ రైట్స్ థర్డ్ అడిషనల్ జూనియర్ జడ్జి, ఫస్ట్‌క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ సరళారేఖ ముఖ్యఅతిథిగా హాజరు కాగా పాఠశాల కరస్పాండెంట్ డి.వినోద్‌కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. శ్రీసరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో అధ్యక్షుడు బల్మూరి కరుణాకర్‌రావు జెండాను ఎగురవేయగా ముఖ్య అతిథిగా హైదరాబాద్ శ్రీవాసవీ హాస్పిటల్ వైస్ చైర్మన్, ప్రముఖ వ్యాపారవేత్త కక్కిరాల రమేశ్ హాజరై కార్యక్రమాలను ప్రారంభించారు.

●కోతిరాంపూర్‌లోని అచీవర్స్ ఆక్టివ్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో డైరెక్టర్ సి.హెచ్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ పల్లవి పాల్గొన్నారు. కోరా, జాన్సన్ గ్లోబల్ హైస్కూల్‌లో డైరెక్టర్ సింహాచలం హరికృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు ఉట్కూరి మహిపాల్‌రెడ్డి, వేంకట వరప్రసాద్, రాంరెడ్డి, వంగల సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

●**కరీంనగర్ క్రైం:** పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో సీపీ అభిషేక్ మొహంతి, కమీషనరేట్ పరిపాలన కార్యాలయం(సీపీఓ) వద్ద అడిషనల్ డీసీపీ(పరిపాలన, శాంతిభద్రతలు) లక్ష్మీనారాయణలు జెండా ఎగురవేశారు.

●**కరీంనగర్ అర్బన్:** డీసీసీ కార్యాలయంలో ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, ఆంజనేయులుగౌడ్ పాల్గొన్నారు.

●సుడా కార్యాలయం వద్ద సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ పాల్గొన్నారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. కరీంనగర్ జిల్లా జైలులో జైలు సూపరింటెండెంట్ కె శ్రీనివాస్ జాతీయజెండాను ఎగువేశారు.

●**గణేష్‌నగర్:** శాతవాహన విశ్వవిద్యాలయంలో జాతీయ జెండాను రిజిస్ట్రార్ వరప్రసాద్ ఆవిష్కరించారు. ఎల్‌ఎండీ క్యాంపస్‌లో గల ఫార్మసీ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీశైలం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ వై.కిషోర్ పాల్గొన్నారు.

●టిజీ ఎన్పీడీసీఎల్ కరీంనగర్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో ఎస్‌ఈ వడ్లకొండ గంగాధర్ జాతీయ జెండాను ఎగురవేశారు. రాంనగర్‌లోని స్కిల్ డెవలప్‌మెంట్‌లో జిల్లా యువజన క్రీడా అధికారి శ్రీకాంత్ రెడ్డి జెండా ఎగురవేయగా ఈ కార్యక్రమంలో జాతీయ రాష్ట్ర యువజన అవార్డులు ఏ కిరణ్ కుమార్, సత్తినేని శ్రీనివాస్, సుజాత కిష్టయ్య పాల్గొన్నారు.

●**సుభాష్‌నగర్:** టీఎన్‌జీవో భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్, టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి జెండా ఎగురవేశారు.

●మెడికవర్ ఆసుపత్రిలో నిర్వహించిన వేడుకల్లో ఆసుపత్రి న్యూరాలజిస్టు సంజయ్‌కమిన్వర్ జెండాను ఆవిష్కరించగా గుర్రం కిరణ్ పాల్గొన్నారు.

●కిసాన్‌నగర్‌లో నిర్వహించిన వేడుకల్లో కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ జెండాను ఆవిష్కరించారు.

●రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో సొసైటీ చైర్మెన్ పెండ్యాల కేశవరెడ్డి జెండాను ఆవిష్కరించారు.

●ఎందరో త్యాగధనుల పోరాట ఫలితమే మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జాతీయ కార్యవర్గ సభ్యుడు, జిల్లా కన్వీనర్ నగునూరి శేఖర్ అన్నారు. గురువారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో ఆయన జాతీయజెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గాండ్ల శ్రీనివాస్, బల్మూరి విజయసింహారావు, వొంటెల కృష్ణ, వొద్దమల్ల విజయభాస్కర్, రవి, మహేంద్రాచారి, దాడి సంపత్, శ్రీనివాస్, తోట రమణ, సంపత్ పాల్గొన్నారు.

●**కరీంనగర్ రూరల్:** నగర శివారులోని తీగలగుట్టపల్లిలో గల తెలంగాణ కేసీఆర్ భవన్‌లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణ్‌రావు, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణారావు, నగర అధ్యక్షుడు చల్లహరిశంకర్ పాల్గొన్నారు.

● నగరంలోని తీగలగుట్టపల్లిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మూల వెంకట రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

●కరీంనగర్ మండలం బొమ్మకల్ గ్రామంలోని బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్లో చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.

●నగునూర్‌లోని ఎస్‌పీఆర్ స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ డాక్టర్ యం విజయమోహన్‌రెడ్డి, కరస్పాండెంట్ డాక్టర్ ఆర్ యాకయ్య, డైరెక్టర్‌లు పాల్గొన్నారు.

●**భగత్‌నగర్:** సీపీఐ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కొత్తపల్లిమున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ రుద్ర రాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రమేష్ పాల్గొన్నారు. నగరంలోని సెయింట్‌జార్జ్ (సిబిఎస్‌ఈ) ఇంటర్నేషనల్, పారడైజ్ పాఠశాలల్లో పాఠశాలల చైర్మన్ ఫాతిమారెడ్డి జెండాను ఆవిష్కరించారు.

●నగరంలోని సీతారాంపూర్‌లోని ఐవిపై పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరిగాయి. పాఠశాల చైర్మన్ పసుల మహేష్, డైరెక్టర్ పసుల జయశ్రీ, ప్రిన్సిపాల్ డాలి రత్నాని జాతీయజెండాను ఎగురవేశారు.

●**హుజూరాబాద్:** పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ గందె రాధిక జెండా ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ కనకయ్య, టౌన్ సీఐ తిరుమల్, సీఐ వెంకట్, ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్‌గౌడ్, ఏడీఏ సునీత, ఎంపీఐ వేణు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ పాల్గొన్నారు.

●**హుజూరాబాద్ లీగల్:** హుజూరాబాద్ కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి వెంకటేష్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

●**హుజూరాబాద్‌రూరల్:** సింగాపూర్ గ్రామంలోని కిట్స్ కళాశాలలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇంద్రనీల్ జెండా ఎగురవేశారు.

●**జమ్మికుంట/జమ్మికుంట రూరల్:** పట్టణంతో ఆయా కార్యక్రమాల్లో డిప్యూటీ కలెక్టర్ ఎస్ కిరణ్‌ప్రకాష్, మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు, తహసీల్దార్ రమేష్‌బాబు, సీఐ వరంగంటి రవి పాల్గొన్నారు.

●**శంకరపట్నం:** మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి నాగార్జున, తహసీల్దార్ భాస్కర్ జెండా ఆవిష్కరించారు.

●**వీణవంక:** మండలంలో జెండా వేడుకలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎస్‌ఐ తో ట తిరుపతి, తహసీల్దార్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

●**సైదాపూర్:** మండలంలో జెండా వేడుకలు ఘనంగా నిర్వహించారు.

●**మానకొండూర్:** మండలంలో గురువారం వాడవాడలా జాతీయ జెండా రెపరెపలాడింది. ఆయా కార్యక్రమాల్లో డీఆర్‌డీవో పీడీ శ్రీధర్, తహసీల్దార్ రాజేశ్వరీ, సీఐ సదన్‌కుమార్, డాక్టర్ సౌమ్య, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

●**చొప్పదండి:** చొప్పదండిలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్సీ మేడిపల్లి సత్యం జాతీయ జెండాను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

●**ఇల్లందకుంట:** ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ రాణి, ఎంపీడీవో పుల్లయ్య, ఏవో రజిత, శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం ఈవో సుధాకర్, ఎస్‌ఐ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

●**తిమ్మాపూర్:** ఎల్‌ఎం డిలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జెండాను ఆవిష్కరించారు.

●**గన్నేరువరం:** ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాల్లో, పాఠశాలల్లో, గ్రామపంచాయతీల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

●**గంగాధర:** మండలంలో స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు.

●**చిగురుమామిడి:** మండల వ్యాప్తంగా జెండా వేడుకలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ ముద్దసాని రమేశ్, ఎంపీడీవో ఎండి

●**రామడుగు:** గోపాల్‌రావుపేటలోని అల్ఫోర్స్ పాఠశాలలో చైర్మన్ నరేందర్‌రెడ్డి, ప్రగతి హైస్కూల్‌లో రాధాకృష్ణ, అక్షర హైస్కూల్‌లో మునీందర్ జెండాను ఆవిష్కరించారు. వెలిచాల సరస్వతి హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ట్రైనీ ఐఏఎస్ నందాల సాయికిరణ్, స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్, కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, మాజీ సర్పంచ్‌లు వీర్ల సరోజన, వీర్ల నర్సింగరావు, వీర్ల రవీందర్‌రావు పాల్గొన్నారు.

ఉద్యోగులకు ప్రశంస


ఉత్తమ సేవా పతకం అందుకుంటున్న ఏసీపీ మాధవి


కరుణాకర్‌రావు ఏసీపీ | ఎస్.శ్రీనివాస్ ఎస్‌ఐ | విజేందర్‌రావు ఏఎస్‌ఐ | ఎస్.సదాశివ్ ఏఎస్‌ఐ | కె.కిషన్ ఏఎస్‌ఐ | చాంద్‌పాషా ఏఎస్‌ఐ | రమణారెడ్డి ఏఎస్‌ఐ | సురేందర్‌పాల్‌సింగ్ హెచ్‌సీ | ఎం.సంపత్ హెచ్‌సీ | ఎన్.నర్సింహా హెచ్‌సీ | ఎన్.భూమయ్య హెచ్‌సీ | ఎండి.హసనొద్దీన్ హెచ్‌సీ | పి.పరమేశ్వర్ హెచ్‌సీ | ఎన్.రాంమోహన్ హెచ్‌సీ | వెంకటరమణమూర్తి హెచ్‌సీ | టి.యుగంధర్ హెచ్‌సీ | ఎస్.శంకరయ్య హెచ్‌సీ | ఎస్.జాన్ హెచ్‌సీ | కె.వేణు హెచ్‌సీ | సి.సుధాకర్ హెచ్‌సీ | గంగరాజు పీసీ | జె.ఓదయ్య పీసీ | వసంత్ కుమార్ సీనియర్ అసిస్టెంట్ | వేణుగోపాల్ ఆఫీస్ సబ్ ఆర్డినేటర్ | సంపత్ సీనియర్ అసిస్టెంట్ | శశిశ్రీ జూనియర్ అసిస్టెంట్ | కిరణ్ కుమార్ నాయబ్ తహసీల్దార్ | రజని సీనియర్ అసిస్టెంట్ | భరత్ డ్రైవర్ | సాయికృష్ణ ఎన్‌టిఆర్‌పిఐసి | అశోక్ కానిస్టేబుల్ | శ్రీనివాస్ వార్డర్ | యండి అబిబ్ ఫార్మసిస్టు | శ్రావణ్ కుమార్ సీనియర్ అసిస్టెంట్ | షాబొద్దీన్ ఏఆర్‌ఎస్‌ఐ | రాజేందర్‌రెడ్డి సివిల్‌సర్జన్ స్పెషలిస్ట్ | యం.సరిత స్టాఫ్ నర్స్ | శైలేందర్ మెడికల్ ఆఫీసర్ | మహన్నధ డాక్టర్ | సులోచన సెకండ్ ఏఎన్‌ఎం | దీప, అసోసియేట్ ప్రొఫెసర్ | అనుషా అసిస్టెంట్ జనరల్ మెడిసిన్ | జమునరాణి నర్సింగ్ ఆఫీసర్ | టి.మహేష్ డీపీఏ | సాయికుమార్ టెక్నికల్ అసిస్టెంట్ | లక్ష్మి, ఆఫీస్ సబ్ ఆర్డినేట్ | ముకుందరెడ్డి, ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ | వేణుగోపాల్‌స్వామి హోంగార్డు | వై.కిషోర్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ | శ్రావణి డియంసి మెప్మా | జి.శ్రవంతి బ్యాంక్ మేనేజర్ | కె.అనురాధ ఆశావర్కర్